


చిత్రపు హనుమంతరావు

మధ్యాహ్నం రెండు గంటలు కావస్తోంది. . .

ఎండ విస్తులు చెరుగుతోంది. విద్యార్థుల పరీక్షా పత్రాలు దగ్గర పెట్టుకుని దిద్దడానికి పూనుకున్నాను. నా ప్రక్కనే కూర్చున్న శారద బాబిగాడ్ని ఆడిస్తూ మధ్యమధ్య కబుర్లు చెబుతోంది . . .

మా ఇంటి గుమ్మంలో రిక్షా ఆగడంతో శారద బాబిగాణ్ని ఎత్తుకుని ఆతృతతో గుమ్మం దగ్గరకు వెళ్ళడం, రిక్షాలోంచి స్త్రీ దిగడం, శారద నా వైపు 'ఎవరన్నట్లు' కనుసైగ చెయ్యడం క్షణాల్లో జరిగి పోయాయి. . . ఆ స్త్రీ హడావుడిగా గుమ్మంలో ప్రత్యక్షం కావడంతో తేరపార చూశాను.

దేశం శాంతి సౌభాగ్యాలతో తులతూగుతున్న కాలంలో. . . వినీలాకాశంలో మంద మందంగా కదలిపోయే తెల్లని పల్చటి మబ్బు తెరల వెనుక, అమాయకంగా మిణుకు మిణుకు లాడుతున్న నక్షత్రాల మధ్య, రాబోయే అనర్థాన్ని సూచిస్తూ పొడచిన తోక చుక్కలా ఇంట్లోకి అడుగు పెట్టింది కాత్యాయని అక్కయ్య.

శారద అక్కయ్య పేరైతే విన్నది కాని, ఎన్నడూ చూడలేదు. అందువల్ల వచ్చినావిడ ఎలాంటి బంధువోనని నా వైపు బిత్తర చూపులు చూడసాగింది, ఐతే దాని బేల చూపులు గ్రహించక పోలేదు అక్కయ్య .

"ఏమే మరదలు పిల్లా. . . మరీ ఇంత నాజూగ్గా ఉన్నావు ?" అంది పలుకరింపుగా. నా వైపు చూసి "అదేమిట్రా. . . నన్ను ఎవరో క్రొత్తవాళ్ళను చూసినట్లు చూస్తోంది మరదలు ?" అంది.

అంతవరకూ 'అక్కయ్య తలపెట్టబోయే కార్యం ఏమిటో ఉంటుందా ?' అన్న ఆలో[చన]లతో సతమత మవుతున్న నాకు శారదకు అక్కయ్యను పరిచయం చేయలేదని జ్ఞప్తికి వచ్చి.

"శారదా. . . మా కాత్యాయని అక్కయ్య. . మన పెళ్ళికి రాలేదు వీలుపడక" అని అక్కయ్య[కే] "అక్కయ్యా. . మరదల్ని మొదటి చూపులో[నే] పోల్చావు" అన్నాను నవ్వడానికి వ్యర్థ ప్రయత్న[ం] చేస్తూ.

ఇంతలో రిక్షావాడు అక్కయ్య సామాన్ల[ని] లోపలకు చేరవేసి, డబ్బులు పుచ్చుకుని వె[ళ్ళి] పోయాడు.

శారద అక్కయ్య వేసే కుశల ప్రశ్నలకు [...] యుంగా సమాధానాలు చెబుతోంది కా[ని] నా దృష్టంతా ఇంచు మించు గది నంతనూ ఆ[...]




## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపై నపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P. B. 86, JULLUNDUR CITY.







# అబల ఆంతర్యం

సిటిపై బడి వింతగా మెరుస్తున్నాయి... చల్ల గాలి మధురాను భూతుల్ని రేకెత్తిస్తోంది.. గాలికి శారద ముంగురులు నుదుటిపై బడి దోబూచు లాడు తున్నాయి.

"ఏమండీ.... ఈ చీర ఎలా వుంది ?" అంది శారద ముంగురులను చేతో పైకెగ ద్రోసు కుంటూ.

"శారదా... నువ్వు ఎలాంటి చీర కట్టుకున్నా అలంకరణ చేసుకున్నా, అందంగానే కన్పిస్తావు."

నా మాటలకు శారద నవ్వింది నిండుగా... అటు వైపు ఆసక్తితో చూస్తూ కూర్చున్నాను. నేల మీద వేళ్ళతో పిచ్చి గీతలు గీస్తూ కొద్ది క్షణాల తర్వాత "మీ అక్కయ్యను గురించి ఎన్నడూ మాట వరుసకైనా చెప్పలేదేం ?" అంది.

"ఈ అక్కయ్య అంత చెప్పుకుని మురిసి పోయేంతటిది కాదులే..."

కొద్ది గంటల పరిచయంతో అక్కయ్య మన స్తత్వం సంపూర్ణంగా గ్రహించి వేసినట్లు "అదే మిటండి.? అంత మంచి ఆవిణ్ని అలాగనేశారూ.." అంది మాటలు సాగదీస్తూ.

అక్కయ్య మాటల్లో తియ్యదనం ఎవరి నైనా ఇట్టే ఆకర్షించి ముగ్ధుల్ని చేస్తుంది; ఐతే ఆ తియ్యని మాటల వెనుక రాబోయె గడ్డు సమస్యలు మాత్రం వూహించ శక్యం కానివి. తియ్యని మాటలు చెబుతూ చేదు అనుభవాల్ని రుచి చూపించడంలో అక్కయ్య దిట్ట ! అనుభవ మయ్యే వరకూ ఆమె ఎటువంటిదో తెలుసు కోవడం కద్దు, కాని చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే వుండే ప్రయోజనం ఏపాటిది ? తెల్లని వన్నీ పాలు, నల్లని వన్నీ నీరు అనుకునేంతటి అమాయకపు శారద అక్కయ్యంతటి మంచిదాన్ని ఇంత వరకూ చూడ లేదనే నిర్ధారణకు రావడంలో ఆశ్చర్య మేముంది ?

"శారదా ... ముఖాన్ని చూసి గాని, మాటల్ని బట్టిగాని ఒకరి మంచితనాన్ని నిర్ణయించ కూడదు. నుసి జారిన నిప్పు గుణం చెయ్యి పెడితేనే కదా తెలిసేది ! మా ఇంట్లో పుట్టి పెరిగిన అక్కయ్యను గురించి నాకంటే నాకు బాగా తెలుసు.. ముందు ముందు కాబోయే అనుభవాల వల్ల నా మాటలు ఎంత వరకూ నిజమో నీకే తెలుస్తుంది..."

నా మాటలు శారదను సంతృప్తి పరచలేక పోయినట్లు, ఆమె ముఖ కవళికలే చెప్పాయి.

* * *

రెండు మూడు రోజులు గడిచి పోయాయి... అందరితో కలివిడిగా మెలగుతూ, ఆప్యాయత ఒలక బోస్తూ ఇంట్లో మనిషై పోయింది అక్కయ్య. ఒకరోజు రాత్రి అందరి భోజనాలయిన తర్వాత, ఆరు బయట కుర్చీలలో కూర్చున్నాం. నాన్నగారు చుట్ట వెలి గించుకుని :

"అమ్మాయి.... అయిదేళ్ల తర్వాత వచ్చావు పోనీ మేమెవ్వరమైనా వచ్చి చూద్దామంటే నువ్వెక్కడున్నావో తెలియదు కదా... ఈసారి నువ్వు పది' పదిహేను రోజులయినా వుంటే కాని కుదరదు', అన్నారు.

అక్కయ్యకు స్థిరత్వ మన్నది లేదుగా. ఒకసారి వచ్చినప్పుడు ఎలిమెంటరీ స్కూల్లో పంతులమ్మ నంది... మరొకసారి వచ్చినప్పుడు సర్వే ఆఫీసులో 'క్లర్కు'; ఉద్యోగం చీకూ, చింతాలేని ఉద్యోగ మంది... ఇలా ఎన్నిసార్లో.... క్రిందటిసారి అమా యకపు పల్లె ప్రజకు సేవ చేస్తూ కాలం వెళ్ల బుచ్చుతున్నానని అంది. ప్రస్తుతం ఏ వుద్యోగం చేస్తోందో తెలియదు, కాని ఆంధ్ర దేశంలో అక్కయ్య ఉద్యోగాలు వెలగ బెట్టని ఆఫీసులు, పట్టణాలు బహుశా అరుదేనని చెప్పవచ్చు ! పోయిన సారి శ్రీకాకుళంలో పని చేస్తుంటే, ఈసారి హైదరాబాదులో !

" బాబాయి .... జీవితం యాంత్రికంగా గడిచి పోతోంది. ఏవూళ్లో వున్నా మనసంతా మీ మీదే... మిమ్మల్ని చూడాలని వున్నా, ఉద్యోగంలో చేరాక ఎలా వీలవుతుంది ? మీరు గుర్తుకి రాని రోజంటూ ఉండదు. క్రిందటి నెలలో రెండు మూడుసార్లు నువ్వు కలల్లోకి వచ్చావు కూడా... ఆఖరికి ఆఫీసరుతో దెబ్బలాడి ఈవూరు ' ట్రాన్స్‌ఫర్ చేయించు కున్నాను." అంది గంభీర స్వరంతో.

చుట్టపు చూపుగా వచ్చిందనుకున్న అక్కయ్య ' ట్రాన్స్‌ఫర్ ' చేయించుకుని వచ్చిందని వినగానే గుండెల్లో రాయి పడింది. మంత్ర ముగ్ధయై అక్కయ్య మాటలు వింటోంది శారద.

" మంచి పని చేశావు కాత్యాయనీ .... అన్నయ్య ఎలాగూ లేడు, నిన్ను నా చేతుల్లో పెట్టి నిశ్చింతగా కన్ను మూశాడు ... కానీ నాకు నీకు నేను ఏం చెయ్య గల్గాను ? నీలో అన్నయ్యను చూసుకుంటూ కాలం గడుపుదామనుకుంటే నామాట వినక, ఉద్యోగంలో చేరి నీ బ్రతుకు తెరువు నువ్వు చూసుకుంటున్నావు.... నువ్వెక్కడ ఉంటున్నవో, ఏయేపాట్లు పడుతున్నావోనని, నా బెంగ....."

" బాబాయి.... నువ్వు చేయ గల్గింది చేశావు. నా నుదుట అలా జరగాలని రాసి పెట్టి వుంటే నువ్వేం చేయ గలవు ? "

అక్కయ్య మాటలు నా చెవులకు శ్రుతిమంగా ధ్వనిస్తూ వుండడం వల్ల అక్కడి నుండి లేచి వెళ్లి పోయాను. తను తలపెట్టబోయే కార్యానికి ఇవి నాంది వాక్యాలు కాగల ప్రమాదం లేక పోలేదు !

* * *

అక్కయ్య డ్యూటీలో చేరి ఆఫీసుకి వెడుతుంది.. నాన్నగార్కి అక్కయ్య మీద వాత్సల్యం దిన దినాభివృద్ధవుతోంది ... శారద అక్కయ్య అవసరా లను కనుక్కుని మర్యాద చేస్తోంది, అక్కయ్య కూడా దానికి పని సాయం చేస్తోంది, అప్పుడప్పుడు బాబిగాడ్ని ఆడిస్తోంది...

ఒక రోజు దిన పత్రిక చదువుతుండగా అక్కయ్య నా దగ్గరకు వచ్చి " మీ బావను ఒకసారి రమ్మన్నానని చెప్పరా...." అంది మెల్లిగా.

ఏలూరు పట్టణంలో బావలైతే అయిదారుగురు న్నారు, కాని అక్కయ్య ఏ బావను రమ్మనమని చెప్ప మంటోందో అర్థంకాక,

" ఏ బావే అక్కయ్యా...." అన్నాను.

" మీ పెద్ద బావను....."

నాకు 'ఇది కలా ? నిజమా ? ' అన్న అనుమానం రాక పోలేదు... అక్కయ్య నోటంట ఆ మాటల్ని వినటం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. మొఖంలో భావాలు చదువుదామని తల పైకెత్తి చూశాను. అక్కయ్య వెను దిరిగి వెళ్లి పోవడం వల్ల నాకు ఆ అవకాశం చిక్కలేదు !

ఆ సాయంత్రం బావ బజార్లో కన్పిస్తే చెప్పాను. ' నన్ను రమ్మందా ? ఎందుకు ? ' అన్నాడు తెల్లబోతూ.

బావ ప్రశ్నలకు సమాధానం నా దగ్గర లేదు.. అతడ్ని ఎందుకు రమ్మందో నాకు తెలిస్తే కదా... తనకు చెప్పడానికి ?

" ఒరేయ్ ప్రకాశం ... పదేళ్లుగా లేని ఆపేక్ష, ప్రేమా అమాంతంగా ఈనాడు పుట్టుకొచ్చి నట్లు ? ఇదొక నాటకం... నా సంసారంతో సుఖంగా వున్నాను.. తనను ఏనాడో మరచి పోయానని, రానని చెప్పు.... తనకూ, నాకూ ఏ విధమైన సంబంధమూ లేదన్నానని కూడా చెప్పు......" అంటూ విసురుగా వెళ్లి పోయాడు.

అతడు ఏమన్నదీ అక్కయ్యకు చెప్పాను. ' రానన్నానని చెప్ప మన్నాడ్రా మీ బావ ? ' అంది శూన్యంలోకి దృష్టిని సారిస్తూ. ఈ మాత్రానికే విరమిస్తానంటే, తను తల పెట్టిన కార్యాన్ని అక్క లోనే విడిచి పెట్టదని తెలుసు !


* * *

మరునాడు సాయంత్రం ఆఫీసు నుంచి రాగా కృష్ణమూర్తి బావ ఇంటికి ప్రయాణ మయింది. ఇల్లు చేరుకునే సరికి తొమ్మిది గంటలు దాటింది. చాలా ఉత్సాహంగా కన్పించింది.

"బాబాయి నీ మేనల్లుడి ఇల్లు చూస్తేనే ముచ్చటేసిందనుకో, పిల్లలతో కళకళ్లాడుతోంది. ఆఖరివాడు ముద్దొస్తూ ఉన్నాడు, అంతా వాళ్ళ నాన్న పోలిక చెల్లెలు కూడా నెమ్మదస్తురాలు, మర్యాదస్తురాలు భోజనం చేసి వెళ్ళమని బలవంత పెట్టింది 'ఇంక ఇక్కడ ఉండేదాన్నే చెల్లెలా, ఈ సారి వచ్చినప్పుడు చేస్తా'నని సమాధాన పరచి వచ్చాను ఆయన మాత్రం ఎవరో పరాయి వాళ్ళని చూసినట్లు చూశారు, హెడ్మాష్టరయ్యారటుగా ?" అంది నాన్నగారితో.

నాన్నగారు బదులు చెప్పలేదు భారమైన నిట్టూర్పు విడిచారు కొన్ని గంటల వ్యవధిలోనే బావ భార్యా పిల్లలను తనవైపు త్రిప్పుకున్నదేమో నన్పించింది.

(శేషం)





# అబల ఆంతర్యం

చిత్రపు హనుమంతరావు

[గత సంచిక తరువాయి]

పెద్దనాన్న ఒక్కగానొక్క సంతానం కాత్యాయిని అక్కయ్య. నాకంటె సుమారు రెండేళ్ళు పెద్ద. కూతుర్ని చూసుకుని మురిసిపోయే భాగ్యం పెద్దమ్మకు లేక పోయింది. అక్కయ్యకు జ్ఞానం రాని వయస్సులోనే లోకాన్ని విడచి వెళ్ళిపోయింది. అప్పటి నుండే పెద్దనాన్న, అక్కయ్య మా ఇంట్లోనే ఉండేవారు— తల్లిలేని బిడ్డ కావడం వల్ల కన్నుమూసేంతవరకూ అమ్మ తగని ముద్దు చేసేది. చిన్నతనం నుండే అక్కయ్యకు ఆడింది ఆట, పాడింది పాటగానే చెలామణీ అవుతూ వచ్చింది. ఇంట్లో దాని మాటకు ఎదురు చెప్పే సాహసం ఎవ్వరికీ ఉండేదికాదు. తర్వాత కొద్ది సంవత్సరాలకు అక్కయ్య బాధ్యతనంతా నాన్నగారి చేతుల్లో పెట్టి నిశ్చింతగా కన్ను మూశాడు పెద్దనాన్న.

అక్కయ్య పదహారు సంవత్సరాలకు 'మెట్రిక్' ప్యాసు కావడంతో, పెళ్ళిచేసి తన బాధ్యత నిర్వహిద్దామని నిశ్చయించుకున్నారు నాన్నగారు. అక్కయ్యను చూసి నలుగురూ నీర్సంగా పీలగా ఉంటుందనుకున్నా. నాన్నగారుమాత్రం 'మా పిల్ల ఎలాగున్నా దాని ముఖంలో కళ ఉంది' అనుకుని సంబరపడేవారు.

అప్పటికే బి. ఏ. ప్యాసయి హైస్కూల్లో మేష్టరీ చేస్తున్న కృష్ణమూర్తి బావకు సుమారు ఇరవై రెండు సంవత్సరాల వయస్సుంటుంది. నాన్నగారు ఆ కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడం వల్ల బావకూ, అత్తయ్యకూ, ఆయనంటే గౌరవం హెచ్చుగా ఉండేది. బావలో అన్ని సద్గుణాలు మూర్తీభవించి ఉండటం వల్ల అతనికిస్తే అక్కయ్య సుఖపడుతుందని ఆశించి అత్తయ్యతో 'కాత్యాయినిని కృష్ణుడికి చేసుకోమని' కోరారుట. అత్తయ్య ఎదురు చెప్పలేదు కాని బావ మాత్రం నసిగాడుట అక్కయ్య నల్లగా ఉంటుందని, పైగా గయ్యాళి కూడానని.

"అబ్బాయి. . మేనరికం ఉండి చేసుకోలేదంటే నలుగురూ ఏమనుకుంటారు ? నల్లగా ఉన్నా దాని ముఖంలో ఉన్న కళ మరెవ్వరి ముఖంలోనైనా చూపించు . అది పని మంతురాలు కాస్తో కూస్తో చదువుకుంది. . నువ్వేదో గయ్యాళి అనుకుంటున్నావు కాని, దాని వయస్సెంత ? పెళ్ళయ్యాక సర్దుకు పోతుంది" అని నచ్చజెప్పి ఒప్పించారు

బావ శాంతి, సహనాలకు పుట్టినిల్లని చెప్పవచ్చు. అందం విషయంలో అక్కయ్యకు తీసికట్టు కాదేమో ! వంద రూపాయల నెలసరి ఆదాయంతో కుటుంబ భారాన్ని సమర్థతతో నిర్వహించడం నేర్చుకున్నవాడు

బావ అంగీకరించినా, అక్కయ్య మాత్రం సంతోషించలేదు. సరికదా 'బడిపంతులునా !' అని మధన పడింది. చివరికెలాగో సమాధాన పరచి వాళ్ళ వివాహం అయిందనిపించారు నాన్నగారు. అక్కయ్య కాపురానికి వెళ్ళేరోజు కళ్ళనీళ్ళతో బావతో అన్నారు

"కృష్ణా నా మాట కాదనలేక దాన్ని చేసుకున్నావు, ఇంతటితో నీ బాధ్యత తీరిపోలేదు . దానికి ఏ లోటూ రానివ్వనని మాటివ్వాలి . అది కళకలాడుతూ తిరుగుతూ ఉంటేనే నాకు తృప్తి"

"మామయ్యా నన్ను అంతేనా అర్థం చేసుకున్నది ? అలాంటి వాడ్నయితే అసలు వివాహానికే అంగీకరించక పోదును. . అయినా నీ సంతృప్తి కోసం వాగ్దానం చేస్తున్నా. ఈ నాటి నుండీ దాని సుఖమే నా సుఖం " అన్నాడు బావ.

నాన్నగారు బావను కౌగలించుకుని ఆనంద భాష్పాలు రాల్చారు. . .

నాన్నగారు ఆశించింది ఒకటి, జరిగింది మరొకటి. కాపురానికివెళ్ళాక అక్కయ్యలో మార్పు రాలేదు, కాని బావలో మాత్రం అంతులేని మార్పు వచ్చేసింది.

అక్కయ్య గయ్యాళితనం రోజు రోజుకూ హెచ్చు కావడంతో, బావలో ఉత్సాహం దిగజారి పోతూ వచ్చింది. భార్య ముందు పడటానికి భయపడి, స్కూలు వదలంగానే ఇంటికి చేరుకునే బావ రాత్రి పది గంటల వరకూ ఏ పార్కులోనో దిగాలు ముఖం వేసుకుని, ఆలోచిస్తూ, కూర్చుండి పోయేవాడు. భర్తకు జీతం అందగానే పుచ్చుకుని రెండో రోజుకి ఖర్చు పెట్టడం, కాస్త పొదుపుగా వాడమని బావ చెబితే 'ఇంతటి సంపాదనతో నా ముద్దు ముచ్చట్లు తీరిపోతున్నయి నా ఖర్మ' అని దెప్పి పొడవడం మామూలైంది అక్కయ్యకు. మొదటి వారంలోనే బావ అప్పులకు బయలు దేర వలసి వచ్చేది, నాలుగైదు ప్రయివేట్లు చెప్పడం మొదలు పెట్టాడు.

ఒక్కొక్కసారి నాన్నగారి దగ్గర రాగాలు తీసేది అక్కయ్య 'బాబాయి. . నాన్న నా బాధ్యత నీకు వప్పగిస్తే నా గొంతుకోశావు, ఇంత విషమిచ్చి చంపవల్సింది' అని

ఏడాది గడచి పోయింది. అక్కయ్య రెచ్చిపోయింది, బావ అదుపులో పెట్టడానికి ప్రయత్నించలేదు. ఒకొక్కసారి జుత్తు విరబోసుకుని ఏడుస్తూ బావ కొట్టాడని మా ఇంటికి వచ్చేది, కాని బావ ఆడదాని మీద చెయ్యి చేసుకునేంతటి దౌర్భాగ్యుడు కాదని నాన్నగారికి తెలుసు. అది వచ్చిన మరి కొంత సేపటికి బావ వచ్చి అక్కయ్యను సమాధాన పరచి, ప్రతిసారి ఇంటికి తీసుకుని వెళ్ళి పోయేవాడు. అలా ఎంతకాలం గడుస్తుంది ?

ఒక రోజు సాయంత్రం రిక్షాలో సామాను వేయించుకుని వచ్చేసిన అక్కయ్యను చూసి నాన్నగారు నిర్ఘాంత పోయారు. మరికొంత సేపటికి బావవచ్చి గద్గద స్వరంతో తిరిగి రమ్మని, సంసారాన్ని రచ్చకీడ్వవద్దని అక్కయ్యను వేడుకున్నాడు. అక్కయ్య అతని కంఠంలో మంచితనం గుర్తించలేదు. పైకి అమాయకంగా కన్పించే అక్కయ్య

ప్రదయోరకా కాఠినత్వం ఉంది. కటువుగా 'నీకూ నాకూ ఎలాంటి సంబంధమూ లేదన్న'ది వాళ్ళ సంసారాన్ని దిద్దుదామని ప్రయత్నించి విఫల దయ్యాడు నాన్నగారు 'మావాడు . నువ్వు కొం నిర్వాకం చాలు నా జీవితం నాశనం చేశావు' అనేది కర్కశంగా.

రోజుకొక సారైనా విధిగా మా ఇంటికి వచ్చి అక్కయ్య దర్శనం చేసుకుని 'ఇంటికి తిరిగి రమ్మని, పరువు మర్యాదలు మంట గలవవద్దని' బావ బతిమాలుతున్నా, అక్కయ్య పాషాణ హృదయం కరగలేదు అక్కయ్య ఉద్యోగ ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఆఖరికి ఎక్కడో పల్లెటూర్లో ఎలిమెంటరీ స్కూలులో సంతోషమ్మ ఉద్యోగం వచ్చింది ఆడవాళ్ళు ఉద్యోగాలు చేయడం మా వంశంలో లేదని నాన్నగారు ఎన్ని చెప్పినా వినలేదు.

అక్కయ్య మనసు మారుతుందని ఓరిమితో ఎదురు చూశాడు, వేడుకుంటూ ఉత్తరాలు రాశాడు బావ. చాలా ఉత్తరాలు రాసిన తర్వాత అక్కయ్య జవాబు వ్రాసింది. 'మీరు ఉత్తరాలు రాసి నన్ను వేధించవద్దు విరిగిన మనస్సులు అతకడం లేదు. మీ రెవ్వరో నే నెవ్వరో మనకిక ఎలాంటి సంబంధమూ లేదు, మీరు పునర్వివాహం చేసుకునే పక్షంలో నాకు అభ్యంతరం లేదు' అని. నాన్నగార్కి అక్కయ్య ఉత్తరం చూపించి భోరున ఏడ్చాడు బావ. అత్తయ్య మరణంతో మరీ క్రుంగి పోయాడు.

అక్కయ్యకోసం నుమారు రెండేళ్ళు నిరీక్షించి, దాని ప్రవర్తనతో విసిగిపోయి, పెద్దలిచ్చిన సలహా ననుసరించి పేద ఇంటి పిల్లను పునర్వివాహం చేసుకున్నాడు ప్రయివేటుగా 'ఎమ్మే' ప్యాసయ్యాడు. స్కూలుకి హెడ్మాస్టరయ్యాడు భార్యా పిల్లలతో సుఖ పడుతున్నాడు

* * *

అప్పుడప్పుడు సుడిగాలిలా వచ్చి, ఉపకారం లేందిసి వెళ్ళడం అక్కయ్యకు పరిపాటయింది. ఒకసారి వచ్చినప్పుడు ఇంట్లో తన వాటా హరిజన సేవా సదనానికి ఇచ్చివేస్తానంది, మరొకసారి అమ్మివేస్తానంది. ఇంకొకసారి వచ్చినప్పుడు రామం బాబాయి ఆడదాన్ని చేసి పొలం మీద వచ్చినది సరిగ్గా ఇవ్వక, తినేస్తున్నాడంది. ఇలా వచ్చినప్పుడలా ఏదో చికాకు కలిగించడం, ఏ కారణమూ లేకపోతే 'నా మూరేళ్ళ జీవితం పెళ్ళిచేసి నాశనం చేశావని' నాన్నగార్ని ఆడిపోసుకోవడం మామూలైంది అక్కయ్యంటే నాన్నగార్కి లుంచాడే వాత్సల్యం మున్నా, దాని ముందు నిలవడుగా ధైర్యం లేదు!

* * *

అక్కయ్య తరచుగా బావ వాళ్ళింటికి వెళ్ళడం, ఇంటికి వచ్చి అక్కడి విశేషాలను వర్ణిస్తూ చెప్పడం నాకేకాదు, ఇంట్లో అందరికీ ఆశ్చర్యాన్ని కలుగజేసింది ఉత్త చేతులతో కాక, పిల్లలకు మిఠాయిలో, పళ్ళో తీసుకు వెళ్ళేది బావ పెద్ద కొడుకును గురించో, కూతుర్ని గురించో, పెద కుఖరివాడ్ని గురించో చెప్పి మురిసి పోయేది, ఒక్కొక్కసారి ఆఖరి వాడ్ని ఎత్తుకుని వచ్చేది జరుగుతున్న నాటకం నాకు మాత్రం అవగాహన కాలేదు.

ఒక రోజు నాన్నగారితో "బాబాయి, నేనెంత తప్పుపని చేశానో ఇప్పుడు అర్థమవుతుంది. నువ్వెన్ని చెప్పినా వినక వరుడా వెంట వరదారావు కాల దన్ను కున్నా . నా బాబాయి నెమలిద్దరం అగ్ని సాక్షిగా దంపతుల మయ్యాం ధర్మాలు బతు ఒక రంగ ప్రతిజ్ఞలు చెప్పి విడిపోయాం . అంత మాత్రాన నే నాయనకు భార్యను, ఆయన నాకు భర్త కామా?" అంది.

నాన్నగారు మౌనంగా ఉండి పోయారు, తనే చెప్పడం మొదలు పెట్టింది.

"ఆయన పునర్వివాహం చేసుకున్నారని నిందించాను నిజంగా ఆయన తప్పు తప్పంతా నాదే ఈ నాడు నాకన్పిస్తోంది, ఆ ఇంట్లో స్థానం ఇస్తే చాలునని ఎని మనిషిగా నైనా హిందూ స్త్రీకి భర్తే కదా సర్వస్వం నన్ను భార్యగా ఆయన చూడగలిగితే నాకు కావల్సింది మరేమీ లేదు, లక్ష్మిని నా తోబుట్టువుగా చూసుకుంటాను, ఏ విషయంలోను లోటు చెయ్యను దాని పిల్లల్ని నా పిల్లలుగానే చూసుకుంటాను నేను సంపాదించేది, ఆయన సంపాదించేది కలిస్తే, అందరం హాయిగా ఉండవచ్చు ఆయన పాద సేవ చేస్తూ శేష జీవితం గడచి పోతే చాలు, ఆయన పాదాల దగ్గర ప్రాణాలు పోతే ఆత్మకు శాంతి . ఏమంటావు బాబాయి . నేను కోల్పోయిన స్థానాన్ని తిరిగి పొంద గలనంటావా ?"

"కాత్యాయనీ . నీలో నేను ఆశించిన మార్పు వచ్చింది, కాని ఆలస్యంగా వచ్చింది నా తల్లీ." అన్నారు నాన్నగారు నిట్టూరుస్తూ.

అక్కయ్య ముఖంలో భావం మా కర్థం కాలేదు

* * *

అప్పుడప్పుడు అక్కయ్యను చూడటానికి బావ పిల్లలు, భార్యా వస్తూనే ఉన్నారు.. ఒక రోజు అక్కయ్య ఆఫీసుకి వెళ్ళిన సమయంలో బావ మా యింటికి వచ్చాడు. ముఖంలోనూ మాటల్లోనూ అక్కయ్యపై సానుభూతి కన్పించింది తియ్యని మాధుర్యం ... చెప్పి అక్కయ్యను ... కొంతసేపు ఆ కబుర్లు, ఈ కబుర్లు చెప్పి నాన్నగారి సలహా అడిగాడు నాన్నగారు ఏమి అన్నారో కాని తొందర పడక,

"ఒరేయ్ కృష్ణా . నా పెద్దతనం మీరిద్దరూ ఏనాడో దీసి పరేశారు, మీకిద్దరికీ ఎలా తోస్తే అలా కానివ్వండి. ఇది మీ వ్యక్తిగత విషయము కాబట్టి, ఇద్దరూ కలసి ఆలోచించుకుని ఒక నిశ్చయానికి రావటం మంచిది" అన్నారు ముఖావంగా.

* * *

రామం బాబాయి వచ్చేంత వరకూ అక్కయ్య అతడ్ని ఉత్తరం రాసి పిలిపించిందని మాకెవ్వరికీ




'అదిగో రా! చిట్టీ! కొత్తగా వచ్చిన మన సోషల్ స్టడీసు మాష్టారు ఆయనే చూడ్రా!!'

# అబల ఆంతర్యం

తెలియదు. తగిన సమయం చూసి అతడి దగ్గర తన గోడు వెళ్ల బోసుకుని, బావను ఎలాగైనా ఒప్పించి తన సంసారాన్ని దిద్ద మన్నది అక్కయ్య.

బావా, బాబాయి ఇంచు మించు ఒకే వయస్సు వాళ్ళు కావడం వల్లనూ తేనేం, కలిసి మెలిసి తిరిగిన వాళ్లవుటేనేం, ఒకరి దగ్గర ఇంకొకరికి చనువుంది. బాబాయి చెప్పిన మాటకు ఎదురు చెప్పడు బావ. ఆ విషయం అక్కయ్యకు తెలుసు, అక్కయ్యను చేసుకుని బావ ఏ మాత్రం సుఖ పడింది కూడా బాబాయికి తెలుసు. ఒక ప్రక్క అన్నగారి కుమార్తె సంసారం నిలబెడదామని వున్నా, మరో ప్రక్క కళకళ్లాడుతున్న స్నేహితుడి సంసారంలో అశాంతి లేవదీస్తుందేమోనన్న అనుమానం తీరపోలేదు.

ఏ నిశ్చయానికీ రాలేక నాన్నగార్ని అడిగాం.

"ఈ విషయంలో నువ్వూ, నేనూ కలుగజేసుకోవడం మంచిది కాదు, ఒకసారి అయిన అనుభవం చాలు.... ఏదయినా అయితే ఇద్దరూ మనల్ని ఆడిపోసుకుంటారు..... వాళ్లంతట వాళ్లనే ఒక నిర్ణయానికి రానియ్యి........"

బాబాయి నాన్నగారు చెప్పింది నిజమే నన్నాడు.

* * *

మరునాడు సాయంత్రం నేనూ బాబాయి షికారు బయలుదేరాం.... దారిలో బావ వ్యమ్మట్ని చూసి ముఖం ఇంత చేసుకుని వ్యమ్మట్ని అనుసరించాడు. చెరువు గట్టున కూర్చున్న తర్వాత అసలు సంగతి బయట పెట్టాడు.

"ఒరేయ్, మీరిద్దరూ తిరిగి కల్సుకోవడం ఆనంద దాయకమే, కాని ఇద్దరూ బాగా ఆలోచించుకొనిదే ఒక నిర్ణయానికి రావడం మంచిది కాదు. తర్వాత విచారించి లాభం లేదు. .."

బావ ఏమాట్లాడలేదు

"ఇంతకీ లక్ష్మి అంగీకరించిందా ? ..." సమాధానంగా ఉగ్ర రూపాడు బావ.

"పదేళ్ళ క్రితం నిన్ను కాదని వెళ్ళిపోయి, ఇప్పుడు వచ్చింది. . మళ్లా మనస్సు మారి వెళ్లి పోదని నమ్మకం ఏమిటి ? కాత్యాయనిలో నువ్వు అనుకుంటున్నంత మార్పు వస్తే సంతోషమే. నువ్వూ నూరాలు పండిదలు సంపాదిస్తున్నావు, లేడను కోకుండా భార్యా, పిల్లలతో సుఖ పడుతున్నావు దాని సంపాదన చూసి మోజుపడి మోసపోక, దాన్ని బాగా అర్థం చేసుకుని నిశ్చయానికి రావడం శ్రేయస్కరం . దాని సంపాదం చూసి లక్ష్మి నిరాదరణ చేయడం హర్షించ దగ్గది కాదు."

కొద్దిసేపు మౌనంగా వుండి మెల్లగా బావ అన్నాడు.

"నువ్వన్నది నిజం చిన్న మావయ్యా ఆ దృష్టితో తీవ్రంగా ఆలోచించలేదు ఈనాటి వరకూ లక్ష్మి నా మాటకు ఎదురు చెప్పలేదు కష్టాల్లో, సుఖాల్లో పాలు పంచుకుంది. నన్ను అర్థం చేసుకుని ఆరాధించి, పూజిస్తుంది.. దానికి ఏ మాత్రం అన్యాయం జరిగినా సహించలేను అది ఉత్త అమాయకురాలు, కాత్యాయనితో నెగ్గుకురాలేదేమో నన్పిస్తోంది ." అని

గట్టి నిర్ణయంతో ఇప్పుడు బయలు దేరాం. . . బాబాయి దగ్గర సెలవు తీసుకుని తేలికైన మనస్సుతో వెళ్లిపోయాడు బావ

బాబాయి నేర్పు నాకు ఆశ్చర్యాన్ని కలుగ జేసింది, సూటిగా కాక పోయినా, మరోలా అక్కయ్యకు ప్రతికూలంగా చెప్పాడన్పించింది. నాన్నగారు జోక్యం కలిగించుకో వద్దని వారించినా, బాబాయి నలహా చెప్పాడంటే ఏదో కారణం ఉండి ఉండాలి. బాబాయిని అడిగాను, సమాధానంగా అతడి ముఖం చిరునవ్వు మెదిలింది. ఆ మరునాడే బాబాయి వెళ్ళి పోయాడు.

నాలుగైదు రోజులు గడచి పోయాయి, అక్కయ్య మామూలుగా బావా వాళ్ళింటికి వెళ్ళి వస్తోంది,. కాని కథ ముగింపు మాత్రం అవగాహన కాలేదు. ఒక రోజు రాత్రి నాన్నగారితో.

"బాబాయి. . ఆయనకు నేనేమీ కానేమో, ఇంత కాలం అంగీకారాన్ని వ్యక్తం చెయ్యలేదు ఎందుకొచ్చిన బ్రతుకు ? భర్త ఉండి కూడా ఏలు కోవడం లేదంటే నలుగురూ ఏమనుకుంటారు ? ఇంకెందుకు ఈ వివాహ బంధం ఉందని పేరుకు గాని, భర్తా అన్నారు విడాకులిస్తాను, పునర్వివాహం చేసుకుని . ఈ వయస్సులో పునర్వివాహమా మొగుడు వదిలిపెట్టేశాడని అనుకుంటుంది లోకం. ." అంది ఏడుస్తూ ముఖాన్ని చేతుల్లో దాచుకుని.

పది సంవత్సరాలు లోకుల మాటలు ఖాతరు చెయ్యని అక్కయ్య, ఈ నాడు వాళ్ళేమను కుంటారో అని భయ పడుతోంది !

కొద్ది రోజుల్లో, అక్కయ్యకు విడాకుల పత్రాలు అందాయి. మేమందరం అక్కయ్యను చూసి జాలిపడ్డాం. మనశ్శాంతి కోసం తిరిగి వస్తానని ఆఫీసుకి సెలవు పెట్టి మరునాడే ప్రయాణ మయింది ఎక్కడికని మేమడగనూ లేదు, తను చెప్పనూ లేదు.

* * *

ఒకా నొక ఉదయాన అక్కయ్యా, ఒక కొత్త వ్యక్తిని యువకుడూ రిక్షాలోంచి దిగారు. నాన్న గార్ని చూస్తూనే 'మా బాబాయి' అంది అక్కయ్య అతను వినయంగా నమస్కరించాడు. అతనివైపు పరీక్షగా చూశాను. ముఖంలో అమాయకత్వం కన్పిస్తోంది. అక్కయ్య ముఖంలో విజయ గర్వం తొంగి చూస్తోంది. వాళ్ళిద్దరూ కలిసి నాన్నగార్కి పాదాభివందనం చేశారు. "సుమంగళి ద్దర్శి ఆశీర్వదించు బాబాయి." అంది అక్కయ్య మెల్లిగా, నాన్నగారి పాద ధూళి నెత్తిన వేసుకుంటూ. నాన్న గారు ఏమని ఆశీర్వదించారో తెలియదు కాని, నేనూ, శారదా తేరుకునేసరికి కొద్ది క్షణాలు పట్టింది. అక్కయ్య తలలో మల్లెలు నవ్వుతున్నాయి, మెడలో మంగళ సూత్రాలు మెరుస్తున్నాయి. . . తర్వాత అతని గురించి చెప్పింది. పేరు సుబ్బారావుట. . . అయిదారు సంవత్సరాలుగా తనకు తెలుసట. . . ఒకరి నొకరు బాగా అర్థం చేసుకున్నారట.

* * *

నాకు అర్థం కానిది ఒకటే. . ఒక వేళ తన కోర్కెను బావ త్రోసి రాజనకపోతే అక్కయ్య ఏం చేసేదని ! పండు వంటి బావ సంసారంలో చిచ్చు పెట్టగల సామర్థ్యం దానికి లేక పోలేదు బాబాయి ఆ విధంగా సహాయ పడక పోతే అక్కయ్య ఆడబోయిన నాటకంలో బావ పాత్రధారి కావల్సిందే ! బావ చిరు కాపురాన్ని నుఖానివ్వ ప్రాణం దుఃఖాన్ని పెట్టుకో లేదేమో ?

డిటెక్టివ్ నవలలో హంతకుడిలా ఏమీ తెలియనట్టు నటిస్తూ, తేనె లొలికించేలా మాట్లాడుతూ తను తల పెట్టిన కార్యాన్ని నిర్విఘ్నంగా కొనసాగించ గల చాతుర్యం అక్కయ్యకు ఉంది. ఐతే బాబాయి వచ్చి ఉండక పోతే కథ మరోలా సాగునేమో ?

తర్వాత బాబాయి వచ్చినప్పుడు జరిగిన కథ చెప్పాను బాబాయి పెదాలపైన చిరునవ్వు ఉదయించింది. 'నాకు తెల సురా, అలా జరుగుతుందని' అన్నట్టు ఉన్నాయి అతని చూపులు. ప్రశ్నార్థకంగా అతడి వైపు చూశాను బాబాయి సిగరెట్ ముట్టించి దమ్ములాగి, పొగను వదులుస్తూ :

"కాత్యాయని పెట్టె విగాద ఏదో నవల ఉంటే చదువుదామని తీశాను. దాన్లోంచి ఒక ఉత్తరం నేల మీద పడింది. పరుల ఉత్తరాలు చదువకూడదను కుంటూనే, కుతూహలాన్ని ఆణచుకోలేక చదివేశాను. సుబ్బారావు— ఇప్పుడు కాత్యాయని భర్త, వివాహమంటే త్వరలో కాత్యాయనిని విడాకుల పత్రాలు తీసుకుని వచ్చేయమని, పెళ్ళికి అన్ని ఏర్పాట్లూ సిద్ధం చేశానని వ్రాశాడు ఐతే నేను ఆ ఉత్తరం చూసినట్లు కాత్యాయనికి తెలియదు" అన్నాడు నవ్వుతూ

బాబాయి మాటలు విని తెల్ల బోయాను ! ! !

★

"ఎదురుతెన్నులు!"

ఎవరికోసమే చూచేదీ చెలీ
ఎవరికోసమే ఎదురుతెన్నులు?
మొగలి రేకులతో జడ వేసుకొనీ
సిగనిండా మల్లెలు తురుముకొనీ
పెదవులపై చిరునవ్వులతో
మధురమైన ఆలోచనలతో
ఎవరికోసమే చూచేదీ, సీ
వెవరికోసమే కాచేవే ?
వలపు తలపుల ఉయ్యాలలో
ఊగిపోవగా మనసాయెనా ?
నునుసిగ్గు దొంతరల పందిరిలో
అనురాగసుమాలే విరిసెనా?!
చెంపలపై ఆ కెంపులెందుకే
కంటికొనలలో ఆ తళుకెందులకే
మనసైనవాడు మదిని మెదిలెనా?!
తియ్యనిబాధే నీలో కదిలెనా !
ఎవరికోసమే ఎదురుతెన్నులు ?
ఎవరికోసమీ మూగపిలుపులు??

—శాంతిశ్రీ